# మేలిమి బంగారము

Edition 2020
© by GBV
printed in Germany

**GBV Dillenburg GmbH**
Eiershäuser Straße 54
35713 Eschenburg
GERMANY
info@gbv-dillenburg.de
www.gbv-dillenburg.de
www.gbv-online.org

ఆదియందు వాక్యముండెను,
వాక్యము దేవుని యొద్ద
ఉండెను, వాక్యము దేవుడై
యుండెను.
యోహాను 1:1

ఆయనలో జీవముండెను;
ఆ జీవము మనుష్యులకు
వెలుగైయుండెను.
యోహాను 1:4

యేసు ప్రభువు ఈలాగు
చెప్పెను - నేను లోకమునకు
వెలుగును, నన్ను
వెంబడించువాడు చీకటిలో
నడువక జీవపు వెలుగు
గలిగి యుండును.
**యోహాను 8:12**

యేసు - నేను మార్గమును,
సత్యమును, జీవమును, నా
ద్వారానే తప్ప యెవడును
తండ్రి యొద్దకు రాడు.
**యోహాను 14:6**



యేసు - ఎవడైనను
దప్పిగొనిన యెడల నా
యొద్దకు వచ్చి దప్పితీర్చు
కొనవలెను. నాయందు
విశ్వాసముంచు వాడెవడో
లేఖనము చెప్పినట్టు వాని
కడుపులో నుండి జీవజల
నదులు పారునని చెప్పెను.
**యోహాను 7:37-38**

మన యతిక్రమ క్రియలను
బట్టి అతడు గాయ పరచ
బడెను, మన దోషములను
బట్టి నలుగగొట్టబడెను, మన
సమాధానార్థమైన
శిక్ష అతని మీద పడెను.
అతడు పొందిన దెబ్బలచేత
మనకు స్వస్థత
కలుగు చున్నది.
యెషయా 53:5



ఇదిగో నేను తలుపు నొద్ద
నిలుచుండి తట్టుచున్నాను.
ఎవడైనను నా స్వరము విని
తలుపు తీసిన యెడల, నేను
అతని యొద్దకు వచ్చి
అతనితో నేనును, నాతో
కూడ అతడును భోజనము
చేయుదుము.
ప్రకటన 3:20

నా మాట విని నన్ను పంపిన
వానియందు విశ్వాసముంచు
వాడు నిత్యజీవము గలవాడు;
వాడు తీర్పులోనికి రాక
మరణములో నుండి
జీవములోనికి
దాటియున్నాడని మీతో
నిశ్చయముగా
చెప్పు చున్నాను.
**యోహాను 5:24**



దేవుడు లోకమును ఎంతో
ప్రేమించెను. కాగా ఆయన
తన అద్వితీయ కుమారునిగా
పుట్టిన వానియందు
విశ్వాసముంచు ప్రతివాడును
నశింపక నిత్య జీవము
పొందునట్లు ఆయనను
అనుగ్రహించెను.
**యోహాను 3:16**

ప్రయాసపడి భారము
మోసికొనుచున్న సమస్త
జనులారా, నా యొద్దకు
రండి; నేను మీకు విశ్రాంతి
కలుగజేతును.....
ఏలయనగా నా కాడి
సుళువుగాను నా భారము
తేలికగాను ఉన్నవి.
మత్తయి **11:28,30**



పాపము వలన వచ్చు
జీతము మరణము, అయితే
దేవుని కృపావరము మన
ప్రభువైన క్రీస్తు యేసునందు
నిత్యజీవము.
రోమా **6:23**
దేవా, పాపినైన నన్ను
కరుణించుము.
లూకా **18:13**

కాబట్టి యిప్పుడు క్రీస్తుయేసు నందున్న వారికి ఏ శిక్షా విధియు లేదు.

రోమా 8:1

యేసు దేవుని కుమారుడైన క్రీస్తు అని మీరు నమ్మునట్లును, నమ్మి ఆయన నామమందు జీవము పొందునట్లును ఇవి వ్రాయబడెను.

యోహాను 20:31



మీ పేరులు పరలోకమందు వ్రాయబడి యున్నవని సంతోషించుడి.

లూకా 10:20

కాబట్టి విశ్వాస మూలమున మనము నీతిమంతులముగా తీర్చబడి, మన ప్రభువైన యేసుక్రీస్తు ద్వారా దేవునితో సమాధానము కలిగియుందము.

రోమా 5:1

రండి; ఇప్పుడు సమస్తము
సిద్ధమై యున్నవి.
**లూకా 14:17**

రక్షణ పొందుటకు నే నేమి
చేయవలెను?.... ప్రభువైన
యేసుక్రీస్తు నందు విశ్వాస
ముంచుము. అప్పుడు
నీవును నీ యింటి వారును
రక్షణ పొందుదురు.
**అపొ. 16:30,31**



ఆయన యందు విశ్వాస
ముంచువాడెవడో ఆయన
నామము మూలముగా పాప
క్షమాపణ పొందును.
**అపొ. 10:43**

ఆయన మన అపరాధముల
నిమిత్తము అప్పగింపబడి,
మనము నీతిమంతులముగా
తీర్చబడుటకై లేపబడెను.
**రోమా 4:25**

తన్ను ఎందరంగీకరించిరో
వారికందరికి, అనగా తన
నామము నందు
విశ్వాసముంచిన వారికి,
దేవుని పిల్లలగుటకు ఆయన
అధికారము
అనుగ్రహించెను.
**యోహాను 1:12**

మీ పాపములు
తుడిచివేయబడు నిమిత్తము
మారు మనస్సునొంది
తిరుగుడి.
**అపొ. 3:20**



నా యొద్దకు వచ్చు వానిని
నేనెంత మాత్రమును
బయటికి త్రోసివేయను.
**యోహాను 6:37**

నశించిన దానిని వెదకి
రక్షించుటకు మనుష్య
కుమారుడు వచ్చెను.
**లూకా 19:10**

కాబట్టి తండ్రి మహిమ వలన
క్రీస్తు మృతులలో నుండి
యేలాగు లేపబడెనో; ఆలాగే
మనమును నూతన జీవము
పొందిన వారమై నడుచు
కొనునట్లు, మనము
బాప్తిస్మము వలన
మరణములో పాలు
పొందుటకై ఆయనతో కూడ
పాతి పెట్టబడితిమి.
రోమా **6:4**



ఇదిగో నేను యుగ సమాప్తి
వరకు సదాకాలము మీతో
కూడ ఉన్నాను.
మత్తయి **28:20**

మనుష్యులు మీ సత్క్రియలను
చూచి పరలోకమందున్న మీ
తండ్రిని మహిమ పరచునట్లు
వారి యెదుట మీ వెలుగు
ప్రకాశింప నియ్యుడి.
మత్తయి **5:16**

నా గొఱ్ఱెలు నా సర్వము
వినును, నేను వాటి
నెరుగుదును, అవి నన్ను
వెంబడించును. నేను వాటికి
నిత్య జీవము నిచ్చుచున్నాను.
గనుక అవి ఎన్నటికిని
నశింపవు. ఎవడును వాటిని
నా చేతిలో నుండి
అపహరింపడు.

**యోహాను 10 :27,28**



క్రీస్తు కూడ మీ కొరకు
బాధపడి, మీరు తన అడుగు
జాడలయందు
నడుచుకొనునట్లు మీకు
మాదిరి యుంచిపోయెను.

**1వ పేతురు 2:21**

విశ్వాస సంబంధమైన మంచి
పోరాటములో పోరాడుము.

**1వ తిమోతి 6:12**

మీరు విశ్వాసము ద్వారా
కృప చేతనే రక్షింపబడి
యున్నారు; ఇది మీ వలన
కలిగినది కాదు, దేవుని
వరమే. అది క్రియల వలన
కలిగినది కాదు గనుక
ఎవడును అతిశయపడ
వీలులేదు. ఎఫెసీ2 :8,9

చెప్ప శక్యముకాని ఆయన
వరమును గూర్చి దేవునికి
స్తోత్రము.

**2వ కొరింథీ 9:15**



అయితే ఆయన వెలుగులో
నున్న ప్రకారము మనమును
వెలుగులో నడిచిన యెడల,
మనము అన్యోన్య
సహవాసము గలవారమై
యుందుము; అప్పుడు
ఆయన కుమారుడైన యేసు
రక్తము ప్రతి పాపమునుండి
మనలను పవిత్రులనుగా
చేయును.

**1వ యోహాను 1:7**

శాశ్వతమైన ప్రేమతో నేను నిన్ను ప్రేమించుచున్నాను, గనుక విడువక నీ యెడల కృప చూపుచున్నాను.

యిర్మీయా **31:3**

భయపడకుము, నేను నీకు తోడైయున్నాను.

యెషయా **41:10**



నా తండ్రి యింట అనేక నివాసములు కలవు, లేని యెడల మీతో చెప్పుదును; మీకు స్థలము సిద్ధపరచ వెళ్ళుచున్నాను. నేను వెళ్ళి మీకు స్థలము సిద్ధపరచిన యెడల నేనుండు స్థలములో మీరును ఉండు లాగున మరల వచ్చి నా యొద్ద నుండుటకు మిమ్మును తీసికొని పోవుదును.

యోహాను **14:2,3**

గడ్డి యెండిపోవును దాని
పువ్వు వాడిపోవును, కాని
మనదేవుని వాక్యము
నిత్యము నిలుచును.
యెషయా **40:8**

ఆకాశమును భూమియు
గతించును గాని నా మాట
లేమాత్రమును గతింపవు
లూకా **21:33**



మీరు ప్రార్థన చేయునప్పుడు
అడుగుచున్న వాటినెల్లను
పొంది యున్నామని
నమ్ముడి. అప్పుడు అవి
మీకు కలుగును.
మార్కు **11:24**

ఆత్మానుసారముగా నడుచు
కొనుడి, అప్పుడు మీరు
శరీరేచ్ఛను నెరవేర్చరు.
గలతీ **5:16**

దేవుని పరిశుద్ధాత్మను
దు:ఖ పరచకుడి.
ఎఫెసీ **4:30**



నన్ను గూర్చియు నా
మాటలను గూర్చియు సిగ్గు
పడువాడెవడో వాని గూర్చి
మనుష్య కుమారుడు,
తనకును తన తండ్రికిని
పరిశుద్ధ దూతలకును
కలిగియున్న మహిమతో
వచ్చునప్పుడు సిగ్గుపడును.
లూకా **9:26**

ఆర్భాటముతోను, ప్రధాన దూత
శబ్దముతోను, దేవుని బూరతోను
పర లోకము నుండి ప్రభువు దిగి
వచ్చును; క్రీస్తునందుండి
మృతులైనవారు మొదటలేతురు. ఆ
మీదట సజీవులమై నిలిచియుండు
మనము వారితో కూడ ఏకముగా
ప్రభువును ఎదుర్కొనుటకు
ఆకాశమండలమునకు మేఘముల
మీద కొనిపోబడుదుము. కాగా
మనము సదాకాలము ప్రభువుతో
కూడ ఉందుము.

**1వ థెస్స 4:16,17**



అంతట నేను క్రొత్త
ఆకాశమును క్రొత్త భూమిని
చూచితిని..... ఆయన వారి
కన్నుల ప్రతి బాష్ప
బిందువును తుడిచివేయును,
మరణము ఇక ఉండదు.
దు:ఖ మైనను ఏడ్పైనను
వేదనైనను ఇక ఉండదు,
మొదటి సంగతులు
గతించిపోయెను.

ప్రకటన **21:1,4**

ఇదిగో

త్వరగా వచ్చుచున్నాను.

దప్పిగొనిన వానిని రానిమ్ము;

ఇచ్ఛయించు వానిని జీవ

జలమును ఉచితముగా

పుచ్చుకొననిమ్ము, ఆమెన్;

ప్రభువైన యేసూ, రమ్ము.

ప్రకటన **22:12,17,20**



బైబిలును చదువుము, అది దేవుని
వాక్యమై యున్నది. దేవుని
స్వరమును వినుము.
మహోన్నతుడును, జీవముగల
దేవుడు మీ పట్ల శ్రద్ధగల్గి
యున్నాడు. ఈ రోజే మీరు ఆయన
ప్రేమను తెలుసుకొనవలెనని దేవుడు
కోరుచున్నాడు. ఆయన వాక్యము
మార్పులేనిదియును, నిజమైన
సంతోషమును మరియు
సమాధానమిచ్చు మార్గమును మీకు
ప్రకటించు చున్నది. మీకేమైన
సమస్యలున్నచో మేము వాటికి
ప్రత్యుత్తరమిచ్చుటకు
ప్రయత్నించెదము. దయచేసి ఉచిత
పుస్తకముల కొరకై వ్రాయగలరు.

ఈ క్రింది చిరునామాకు
మీ ప్రశ్నలతో పాటు
మీ చిరునామాను పూర్తిగా,
స్పష్టముగా
వ్రాయవలసిందిగా
కోరుచున్నాము.

**Spiritual Truth Communications**
208, DRK Orchids
Opp. KGK Dhanalakshmipur
am . Kakupalli B.O. Nellore
524346
Ph: 984 923 7230

GBV 1514120 Pure Gold Telugu